# దాతల సాయం కోసం ఎదురుచూపు

- పదో తరగతి విద్యార్థులకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- అల్పాహారం, స్నాక్స్ అందించకపోవడంతో ఇబ్బందులు
- ప్రభుత్వం, దాతలు స్పందించాలని విద్యార్థుల వేడుకోలు



అనాజీపురం ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన పదో తరగతి విద్యార్థులు

**పెన్‌పహాడ్ :** పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. విద్యార్థులకు సాయంత్రం గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉదయం 9గంటలకే పాఠశాలకు వస్తున్నారు. ఉన్నత పాఠశాలలు గ్రామాలకు దూరంగా ఉండటంతో చాలా మంది ఉదయం 8గంటలకు ఇంటి నుంచి బయలుదేరుతున్నారు. ఇళ్లలో వంట కాకపోవడంతో పరిగడుపునే పాఠశాలకు చేరుకునేవారూ ఉన్నారు. వారంతా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్న భోజన సమయం వరకు ఆకలితోనే ఉండాల్సి వస్తోంది. మళ్లీ సాయంత్రం 5గంటల వరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతో అప్పుడు కూడా వారికి ఆకలి ఇబ్బందులు తప్పడంలేదు.

**దాతలు ముందుకొస్తేనే..**

ప్రభుత్వ పాఠశాలల్లో చాలా వరకు పేద, మధ్య తరగతి వర్గాల వారే ఉన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి ఉదయం ఏమి తినకుండానే పాఠశాలకు వస్తున్నారు. మధ్యాహ్న భోజనంపైనే వీరు ఆధారపడుతున్నారు. ఒక్కపూట తిని సాయంత్రం 5గంటల వరకు ఉండాల్సిరావడంతో ఆకలికి అలమటిస్తున్నారు. గతంలో విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్, బిస్కెట్ అందించేవారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయులే వీటిని ఏర్పాటు చేసేవారు. స్నాక్స్, అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

### స్నాక్స్ అందించాలి



ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించి పదో తరగతి విద్యార్థులకు బిస్కెట్, స్నాక్స్ అందించాలి. ఆకలి తీర్చేందుకు ఏర్పాట్లు చేయాలి.

– భవాని, 10వ తరగతి విద్యార్థి, ఆదర్శ పాఠశాల, అనాజీపురం

### సందేహాల నివృత్తి



ప్రత్యేక తరగతుల ద్వారా పాఠ్యాంశాల్లోని సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం ఉంది. ప్రభుత్వం స్పందించి పదో తరగతి విద్యార్థుల ఆకలి తీర్చాలి.

– దీక్షిత, 10వ తరగతి, ఆదర్శ పాఠశాల, అనాజీపురం

### దాతలు సహకరించాలి



అల్పాహారం లేకపోవడంతో విద్యార్థులు సాయంత్రం వేళ ఇబ్బందులు పడుతున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలి.

– కోడి లింగయ్య, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల

# కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామికి నివాళి



సూర్యాపేట టౌన్ : వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఎస్పీ, పోలీస్ సిబ్బంది



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

**సూర్యాపేటటౌన్ :** కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి వర్ధంతిని ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఎస్పీ నాగేశ్వర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**అర్వపల్లి :** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) వర్ధంతిని ఆదివారం అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి.గోపి, సిబ్బంది శిల్పిక, సంతోష, రాములు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సాగుకు నీటిని విడుదల చేయాలి

**నాగారం :** ఎస్సారెస్పీ కాలువల ద్వారా యాసంగి పంటలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే రైతులు వరి పండించుటకు నార్లు పోసి సాగు నీటి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని కోరారు. ఈ జలాలు తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో వరి సాగు చేసే రైతులకు ఉపయోగపడుతాయని తెలిపారు. గతంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని అందించడంతోనే రైతులు యాసంగిలో వరి పంటలు సాగు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం గత పాలకుల వల్ల నిర్లక్ష్యానికి



మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

గురై అన్ని రంగాల్లో వెనుకబడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని, నియోజకవర్గం నుంచి వివిధ మండలాలకు పోయే అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, దేవరకొండ యాదగిరి, వెంకటేశ్వర్లు, మహేందర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

**తిరుమలగిరి :** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని నలంద విద్యాలయానికి చెందిన 2004–2005 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారు పోతుల నరేష్, తుమ్మ రమేష్, గన్నెబోయిన నరేష్, విజయ్, శోభన్, గట్టయ్య, శ్రవణ్, శ్రీరాములు, సుమలత, స్వరూప, లావణ్య, మంజుల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి

**తుంగతుర్తి :** గత 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమైక్య పాలనలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు నియోజకవర్గాన్ని వెనుకబాటుకు గురి చేశారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం :** నడిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి ఎడవెల్లి సర్వయ్య కోరారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయంలో అన్ని రకాల దినపత్రికలతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



రామన్నగూడెం చర్చిలో కేక్ కట్‌చేసి మాట్లాడుతున్న పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం కల్వరి ప్రేమ ప్రార్థన మందిరంలో ఆదివారం ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో పాస్టర్ వి.రాజేష్, పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా కో ఆర్డినేటర్ కేలోతు చంద్రశేఖర్, నియోజకవర్గ ఛైర్మన్ ప్రభుకుమార్, కిరణ్‌పాల్, జాషువా, వివిధ మండలాల అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, సాల్మన్, దామోదర్‌పాల్, నతానియేల్, అబ్రహాం, ప్రభుదాస్, రవీందర్‌నాయక్, జాకోబ్, జోసఫ్, జాన్‌వెస్లీ, శ్యాంబాబు, జార్జి, జీవరత్నం, భిక్షమయ్య, దానియేలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



తిరుమలగిరి : చెక్కు అందజేస్తున్న నాయకులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో..

**తిరుమలగిరి :** తిరుమగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన భూపతి జయమ్మకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును గౌడ సొసైటీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల యాదగిరి, కోల రమేష్, నాయిని కృష్ణ, బయ్యన్న, పెద్ది రామకృష్ణ, కోల శ్రీనులు ఆదివారం బాధితురాలికి అందజేశారు. తనకు చెక్కు రావడానికి కృషి చేసిన మండల నాయకులకు జయమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

**తుంగతుర్తి :** సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దొనకొండ రమేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గోగుల ఉప్పమ్మ, శివ చరణ్‌లకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. బాధితులు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందారని, దీంతో గోగుల ఉప్పమ్మకు రూ.60వేలు, శివ చరణ్‌కు రూ.40వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దొనకొండ సంధ్య, నకిరేకంటి విజయ్, కాంగ్రెస్ నాయకులు చెర్వీరాల రాములు, వగలగాని దశరథ, ఓర్సు వెంకన్న, లింగయ్య, అయోధ్య, సతీష్, పెద్దులు, సత్యనారాయణ, భిక్షం, వెంకన్న, వీరస్వామి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గ నియామకంలో జాప్యమెందుకు..!

- కొంతకాలంగా నిలిచిపోయిన అర్వపల్లి దేవాలయం అభివృద్ధి పనులు
- ఆలయ కమిటీ లేకపోవడంతో ఫిబ్రవరిలో జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకూ ఇబ్బందులు



అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం

**అర్వపల్లి :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ పాలకవర్గ నియామకం మూడేళ్లుగా జరగడం లేదు. గతేడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా తాత్కాలికంగా ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీని నియమించారు. ఆ తర్వాత నుంచి కూడా మళ్లీ కొత్త కమిటీ నియామకం చేపట్టలేదు. కాగా ఇటీవల దేవాలయ పాలకవర్గ నియామకానికి దేవాదాయశాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. కానీ గడువు ముగియడంతో ఆ దరఖాస్తులు పని చేయకుండా పోయాయి. దీంతో మళ్లీ ఈ నెలలో రెండోసారి పాలకవర్గ నియామకానికి దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. ఏడుగురు సభ్యులకు గాను ఏడు దరఖాస్తులు వెళ్లాయి. దీంతో ఈ దరఖాస్తులపై దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సుమతి విచారణ చేసి దరఖాస్తులు చేసుకున్న వారి నుంచి ఎన్‌ఓసీ తీసుకున్నారు. పాలకవర్గ నియామకం కోసం దరఖాస్తులను రాష్ట్ర దేవాదాయశాఖకు పంపించారు.

**బ్రహ్మోత్సవాలకు సమీపిస్తున్న గడువు..**

అర్వపల్లి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఏడాదికోసారి 15 రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈసారి ఫిబ్రవరి 8 నుంచి ఉత్సవాలు మొదలు కానున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి బ్రహ్మోత్సవాలకు (జాతర) భక్తులు తరలివస్తారు. అయితే రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు మొదలు కావాల్సి ఉంది. మరో నెల 15రోజుల్లో బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. పాలకవర్గ నియామకం వెంటనే జరిపితేనే ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకోవడానికి అనువుగా ఉంటుంది. అప్పటికప్పుడు బ్రహ్మోత్సవాలకు ముందు పాలకవర్గాన్ని నియమిస్తే ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం కష్టంగా మారుతుంది. కాగా దేవాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొంతకాలంగా ఆగిపోయాయి. ఇప్పటికైనా పాలకవర్గ నియామకాన్ని చేపట్టి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

### ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి



గతంలో బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరిగేవి. అప్పటి మాదిరిగానే ఈ సారి ఉత్సవాలను నిర్వహించాలి. ఉత్సవాలకు సమయం దగ్గర పడుతున్నందున జాతర ఏర్పాట్లను వెంటనే మొదలు పెట్టాలి.

– చెన్న రమేష్, భక్తుడు

### వేడుకలకు ఏర్పాట్లు చేయిస్తాం



అర్వపల్లి దేవాలయ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను త్వరలో ప్రారంభిస్తాం. పాలకవర్గ నియామకం కోసం దరఖాస్తులు రాగా జిల్లా స్థాయిలో విచారణ జరిపి రాష్ట్ర దేవాదాయశాఖకు పంపించడం జరిగింది. ఫిబ్రవరి 8నుంచి బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి.

– వై. శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈఓ

# బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



అర్వపల్లి : నివాళులర్పిస్తున్న వెంకట్‌రెడ్డి



నూతనకల్ : ఆర్థికసాయం చేస్తున్న స్నేహితులు

**అర్వపల్లి :** మండల పరిధిలోని తిమ్మాపురంలో ఇటీవల కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల రమేష్‌నాయుడు, వడకాల వెంకటయ్య, బొడ్డుపల్లి చంద్రయ్యలు మృతి చెందారు. దీంతో ఆదివారం మృతుల కుటుంబాలను పీఏసీఎస్ మాజీ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకుడు ఇందుర్తి వెంకట్‌రెడ్డి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, మాజీ ఛైర్మన్ బీరవోలు వాసుదేవరెడ్డి, నల్లగుంట్ల నాగేందర్, పాలెల్లి రామారావు, బింగి బాలరాజు, నర్సింహారావు, వెంకన్న, కొండల్, మధుకర్, వెంకటేష్, హరీష్ పాల్గొన్నారు.

**నూతనకల్ :** తమ చిన్ననాటి స్నేహితుడు ఇటీవల అకాల మరణం చెందడంతో తోటి స్నేహితులు మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన అంబటి రఘు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986–87 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన స్నేహితులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 31,500నగదును అందజేశారు. కార్యక్రమంలో యాస శ్రీనివాస్‌రెడ్డి, బాణాల లక్ష్మారెడ్డి, పులుసు సత్తెయ్య, సామ నాగిరెడ్డి, వెంకన్న, తొట్ల ఇందిర, మొగుళ్ల వీరయ్య, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, రాజయ్య పాల్గొన్నారు.

**రూ.18వేల ఆర్థికసాయం**

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము పున్నమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం గ్రామానికి చెందిన కొమ్ము బ్రదర్స్ తమ వంతు రూ. 18వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పరమేష్, కొమ్ము గోపి, శ్రీను, సురేందర్, హరికృష్ణ, రవీందర్, నగేష్, లింగన్న, వెంకటేష్, పరశురాం. మల్లేష్, నవీన్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాజిరెడ్డిగూడెంలో ధనుర్మాస వేడుకలు

**అర్వపల్లి :** ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం 7వరోజు 7వ పాశురాన్ని అర్చకులు పఠించారు. మహిళలు గోదాదేవికి కుంకుమార్చన చేశారు. సూర్యోదయానికి ముందే స్వామికి నివేదన జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు గుడిపల్లి సులోచన, పున్న హరిప్రసాద్, శిగ రవి, తిరునగరి జానకమ్మ, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

## విజయవంతం చేయాలి

**హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను స్థానికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సారి నల్లగొండలో ఈ నెల 28, 29, 30వ తేదీల్లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మహాసభల్లో ప్రభుత్వ విద్యా రంగంపై మేధావుల ఆధ్వర్యంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు జిల్లాలోని ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, జెట్టి కమల, చిక్కుళ్ల గోవిందు, రాజశేఖర్‌రెడ్డి, కిరణ్ బాబు, రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి, స్రవంతి, శ్రీను, చంద్రశేఖర్, వీరస్వామి, చిరంజీవి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, నర్సయ్య, నాగమణి, సైదులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విప్లవకారుడు పెరియార్‌కు ఘన నివాళి

**చిలుకూరు :** మండల కేంద్రంలో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాంఘిక విప్లవకారుడు పెరియార్ రామస్వామి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ వికాస రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మా భాస్కర్ మాట్లాడారు. సాంఘిక విప్లవకారుడు పెరియార్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మానవ వికాస వేదిక జిల్లా అధ్యక్షుడు పుట్టపాక అంజయ్య, నాయకులు పీవీ దుర్గాప్రసాద్, నరసింహారావు, గుజ్జుల నరసింహారెడ్డి, కైలాసం ఏడుకొండలు, ఖన్నంసాహెబ్, దొడ్డా వెంకటయ్య, గురుప్రసాద్, వీరబాబు, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మా భాస్కర్

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**పెన్‌పహాడ్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు ఆదివారం పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ గోపికృష్ణ తెలిపిన ప్రకారం.. పెన్‌పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ శివారు గుండా ప్రవహించే మూసీ నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన శిరస్సు రఘును మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మాలధారులకు అన్నదానం

**అర్వపల్లి :** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని డీసీసీబీ మాజీ ఛైర్మన్ బీరవోలు సోమిరెడ్డి అన్నారు. అడివెంలలో ఆదివారం మాలధారులకు, గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న బీరవోలు సోమిరెడ్డి

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



కాసర్లపహాడ్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీఓ

**అర్వపల్లి :** మండల పరిధిలోని కాసర్లపహాడ్‌తోపాటు వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆదివారం ఎంపీఓ టి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే పూర్తికి సమయం దగ్గర పడుతున్నందున దరఖాస్తుదారులు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుండగాని మహాలక్ష్మి, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి ధ్యానం ఎంతో దోహదం

**హుజూర్‌నగర్ :** సమగ్ర ఆరోగ్యానికి ధ్యానం ఎంతో దోహదం చేస్తుందని, ప్రతిఒక్కరూ తన దినచర్యలో ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకోవాలని ప్రిసెప్టర్ (ధ్యానగురువు) ముమ్మిడి రామారావు, శిక్షకులు బీసీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని బృందావనంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ధ్యానంపై శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ధ్యానం అన్ని సమస్యలకు చక్కటి పరిష్కారమన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేసి ధ్యానం మహత్తుని, దాని ప్రభావాన్ని అనుభూతి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### పీవీ రావు వర్ధంతి



పీవీ రావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

**తిరుమలగిరి :** మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపక మాజీ అధ్యక్షుడు పీవీ రావు 19వ వర్ధంతిని ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పీవీ రావు మాలల కోసం ఉద్యమాన్ని నడిపి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరులో ఢిల్లీలో ప్రాణాలు వదిలారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు గంట సందీప్, ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల జానీ, మున్సిపాలిటీ అధ్యక్షుడు గంట లక్ష్మణ్, మాజీ నియోజకవర్గ కన్వీనర్ మద్దెల దానయ్య, మద్దెల ప్రభుదాస్, భాస్కర్, గంట సాల్మన్, గడ్డి దిలీప్, పెరుమాళ్ల జాన్సన్, గోపాసి రమేష్, కాటమల్ల జీవరత్నం, సాంసన్, చింతపల్లి రవి, రంజిత్, జాన్సన్, కర్ణ వెంకటేష్, గంట రవి, దావీద్, అరుణ్, దీప్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు తుంగతుర్తిలో క్రిస్మస్ ప్రేమ విందు

**తుంగతుర్తి :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మి వెంకటేశ్వర గార్డెన్స్‌లో నియోజకవర్గంలోని క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రేమ విందు ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ దయానందం ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యుడు సామేల్ హాజరు కానున్నారని పేర్కొన్నారు. క్రైస్తవులు అత్యధిక సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

### సీపీఎం నాగారం మండల కార్యదర్శిగా యాదగిరి



**నాగారం :** సీపీఎం నాగారం మండల కార్యదర్శిగా డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ యాదగిరిని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరికి సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, గూడపూడి వెంకటేశ్వర్లు, కందాల శంకర్‌రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడికి నివాళి



బాలయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి

**అర్వపల్లి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రింగు బాలయ్య మృతి పార్టీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు రింగు బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, బింగి కృష్ణమూర్తి, ఆకారపు శ్రీను, బొల్లం సైదులు, ఎం.ప్రవీణ్, ఎం.రాజు, వేణుగోపాల్, నవీన్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### దైవభక్తితో ప్రశాంతత



మాలధారులతో వీరప్రసాద్‌యాదవ్

**అర్వపల్లి :** దైవభక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అడివెంల గ్రామంలో ఆదివారం జరిగిన హనుమాన్ మాలధారుల ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలకోట్ల సందీప్, నోముల లింగయ్య, దుబ్బాక ఎల్లంరాజు, బోయిళ్ల తిరుమల్, కె.శైలేందర్, బి.శైలేందర్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### బక్కయ్య మృతికి సంతాపం

**మద్దిరాల :** గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన చెవిటి బక్కయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో బక్కయ్య మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో చెవిటి సధాకర్, రేటేన్ని శ్రీనివాస్, కొమరయ్య, హమీద్, తోట రమేష్, తీగల వెంకన్న, అండెం మల్లయ్య పాల్గొన్నారు.